


తెల్లని బట్టలతో
హుందాగా నడు
స్తూన్న రెహమాన్
అకస్మాత్తుగా
మురికినీళ్ళు మీద
పడేసరికి అదిరిపడి

**A** అడల్ట్స్ ఓన్లీ కథ!

# మమతే మతమైన వేళ

**ఆర్. రాఘవరెడ్డి**

అగాడు. అందుకు కారణమైన అమ్మాయి జరిగిన పరిణామం తాలూకు ఆశ్చర్యాన్నంతా కళ్లలో ప్రతిఫలింప చేస్తూ ఖాళీ అయిన బకెట్‌ను చేత్తో పట్టుకుని వాకిట్లో స్తబ్దురాలై నిలబడి ఉంది. ఇంట్లో నాన్నతో మాట్లాడుతూ బకెట్‌లోని మురికినీళ్లను వీధిలోకి విసరడమే ఆమె చేసిన తప్పు.

కాసేపటికి తేరుకుని ఎలాగో గొంతు పెగుల్చుకుని ''సారీ'' అంది. కానీ ఆమాట అతని మెదడుకి చేరలేదు. ఆమె అందానికి మంత్రముగ్ధుడై ఉన్నాడతను. ''నీ జడ ముడివిడితే మేఘానికి చెమట పడుతుంది..నువ్వెదురుగా నిలబడితే సముద్రానికి దాహం వేస్తుంది'7 తిలక్ కవిత మనసులో మెదుల్తూంటే ఎద రెటీనాపై ముద్రపడ్డ ఆ రూపం విశ్వమంతా నిండి కనిపిస్తోంది.

అచేతనమైపోయిన అతను కాసేపటికి స్పృహలోకొచ్చి అప్పటివరకూ ఆమె నిలబడి ఉన్న వాకిలి వైపు తన్మయంగా చూసి ముందుకు కదిలాడు. ఆ పక్క ఇంటి ముందాగి గేటు తీసుకుని విశాలమైన పూలతోట·గుండా నడిచి తలుపుతీసుకుని ఇంట్లోకి ప్రవేశించాడు. మురికంతా వదిలేలా తలస్నానం చేసి కిటికీ తలుపుతెరిచాడతను. పక్కింట్లో కిటికీ దగ్గరగా కుర్చీలో కూర్చుని త్యాగరాజ కీర్తన పాడుతూ బియ్యం ఏరుతోందా అమ్మాయి. ఆ రెండిళ్ల కిటికీలు అంత దగ్గరగా, సమాంతరంగా ఉండడం తన పూర్వజన్మ సుకృతమనిపించిందతనికి.

కిటికీ చప్పుడుకి తలెత్తిన

''నీ సమక్షంలో మౌనం సంగీతమౌతోంది
నీ విరహంలో శబ్దం నిశ్శబ్దమవుతోంది
ప్రేమంటే ఇదేనా?
నీ తలపుల్లో మనసు పరవశమవుతోంది''

★ ★ ★

ఆమె అతడ్ని చూసి పాడడం ఆపిం...
అన్నాడు.

కొంచెం గిల్టీగా అందామె ''మీరేమీ...
పాటు వల్ల మీ బట్టలు పాడయ్యాయి''
నేనా మురికినీళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి'

''ఎందుకు?''

విస్మయంతో పెద్దవైన ఆమె కళ్లలోకి...
గదా మరి. అందానికి నిర్వచనం లాంటి...
ఆ అభినందన తాలూకు మెరుపు ఆమె...
అబ్బురంగా చూస్తూ అడిగాడు ''మీ పే...

''గౌతమి''

''ఓహ్! స్వీట్‌నేమ్! నాపేరు రెహమా...
రావడంతో నిన్ననే ఈ ఇంట్లోకి దిగాను'

అలా మొదలైన ఆపరిచయం అలా ...
అంతకు ముందెన్నడూ ఎరుగని కొత్త అ...
యంలో మొదలైంది. ఆ వీధిలోని మిగి...
పాటు ఆమె కూడా రోజూ ఉదయాన్నే ...
నుండే ఇంటి తోటలోకి వస్తూ తనను చ...
చిర్నవ్వు మనసు గర్భగుడిలో అనుభూతి...
వెలిగిస్తోంది. పూలు కోసుకుని వెళ్తూ ఆ...
వీడ్కోలు చూపు ఎదలోయల్లో విషాదగీ...
స్తోంది. ఆమె సమక్షంలో మౌనం సైతం...
వినిపిస్తోంది. ఆమె లేనప్పుడు శబ్దం సైతం...
న్యాన్ని కోల్పోయి నిశ్శబ్దమై విలపిస్తోంది.
వచ్చేవరకూ ''గంటకు అ...ర...వై నిము...
షాలా?'' అని బాధపడ్డ అతను ఆమె
వచ్చాక ''గంటకు అరవై నిముషా
లేనా?'' అని బాధపడుతున్నాడు.
ఇప్పుడు 'గౌతమి' అన్న పేరు అతని
హృదయంలో వలపు సంద్రపు
హోరు.

మర్నాడు ఆమె పుట్టినరోజని తెలిసింది. శుభాకాంక్షలతో పాటు తన మనసునూ ఆమె ముందుంచాలని నిర్ణయించుకున్నాడు.

★ ★ ★

మర్నాడు ఉదయం ఎదురుచూస్తున్నాడామె కోసం. అదిగో ఆమె వస్తోంది. అందమైన ప్రత్యూషం అభ్యంగన స్నానం చేసి పట్టు వస్త్రాలను ధరించి పాదాలకు పారాణి పెట్టుకుని వస్తున్నట్లు. మూర్తీభవించిన సౌందర్యంలా నడిచి వస్తున్న ఆమెను చూసి గా... చిలిపితనం పుట్టుకొచ్చిందేమో. పదే పదే ... పైటతో సరాగాలాడుతోంది.

లోపలికొచ్చిన గౌతమి బోసిగా ఉన్న తో...ను చూసి ఆశ్చర్యపోయింది.

''అరె! ఇదేంటండీ, ఒక్క పువ్వయి లేకుండా ఎవరు కోసుకెళ్లారు. ఇంత ప్రొద్దు...!''

అతను చిరునవ్వుతో ''హలో!''
...కోలేదుగా. ఉదయం నా పొర
...గ్గా నవ్వేశాడతను. ''నిజానికి
...రాస్తూ బదులిచ్చాడతను. ''అవే
...మ్మల్ని నాకు పరిచయం చేసింది''
...క్కిళ్లపై ఎర్రగా ప్రతిఫలించడాన్ని
...?''.
...ఇక్కడి హైస్కూల్‌లో పోస్టింగ్
...పరిచయం చేసుకున్నాడతను.
...పెరిగింది.
...డి అతని హృద
...అమ్మాయిల్తో
...లకోసం అత
...సి నవ్వే
...జ్యోతుల్ని
...చూసే
...ను పలికి
...టగా
...త
...మె



''నేనే కోశాను''

''మొత్తం...?!''

''ఆఁ..మొత్తం పూలన్నీ నేనే కోశాను. దేవతార్చనకి''

నర్మగర్భంగా చూస్తూ బదులిచ్చిన రెహమాన్‌తో కించిత్ విచారంగా అందామె ''ఒక్క గులాబీనైనా ఉంచాల్సింది. ఇవాళ నా బర్త్‌డే''

''ఉంచానుగా. మీరే కోసుకున్నారు గదా!''

''నేనా?...'' ఆమె గొంతులో ఆశ్చర్యం.

''అవును. మీరే. నా మనసు గులాబీని కోసుకుని హృదయం సిగలో తురుముకున్నారు గదా'' భయం భయంగానే అన్నా ఆమెలో కోపమేమీ లేకపోయేసరికి ఉల్లాసంగా ఇంట్లోకి ఆహ్వానించాడు.

లోపలికి అడుగుపెట్టిన గౌతమి అక్కడి దృశ్యాన్ని చూసి సంభ్రమంతో నిశ్చేష్టురాలైంది. తోటలోని పూలన్నీ ఎందుకు కోసేశాడో అప్పుడర్థమైందామెకు. ఆ చిన్నగదిలో నేలంతా ఆ పూలు వలయాలుగా అమర్చబడి ఉన్నాయి. నేలంతా పరచబడ్డ మల్లెల మీద మందారాలు, గులాబీలతో రాసిన అక్షరాలు కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి.

''ప్రియమైన గౌతమికి జన్మదిన శుభాకాంక్షలు'' అని ఓ మంచి చిత్రకారుడు తన భావనా లోకపు ద్వారాలన్నీ తెరచి ఇంద్రధనస్సే ఆగి చూసి అబ్బురపడే లాటి రంగుల్లో తన కుంచెను ముంచి ఆకాశం కాన్వాసు మీద అపూర్వంగా చిత్రించిన ఓ అద్భుత తైల

## పవిత్రబంధం

**ఇదేదో సీరియలో, సినిమాయో అనుకుంటే తప్పులో కాలేసినట్లే. ప్రియాంకా చోప్రా-గోవిందా తమ మధ్య ఉన్నది పవిత్రమైన స్నేహబంధం అంటున్నారు. ఈమధ్య గోవిందా ఓ మెడికల్ క్లినిక్‌ని స్టార్ట్ చేశాడు. ఆ మెడికల్ క్లినిక్‌ని ప్రియాంకా తల్లిదండ్రుల చేత ప్రారంభించడం చర్చనీయాంశమైంది. ఈ విషయమై పత్రికల్లో వచ్చిన వార్తలకు వీరిద్దరూ తీవ్రంగా స్పందించారు. మేం మంచి పని చేస్తుంటే ఇలా మమ్మల్ని ఆడిపోసుకోవడం ఏం బాగాలేదంటున్నారు.**

వర్ణ చిత్రంలా ఉందా దృశ్యం. ఆమె ఇదంతా గమనించడం లేదు. ఇన్ని పూలను ఇంత అందంగా, ఓపిగ్గా, కళాత్మకంగా అమర్చడం వెనుక అతని ఆత్మీయతను గుర్తిస్తూ అడిగింది ''రాత్రంతా నిద్రలేకుండా వీటిని పేరుస్తూ కూర్చున్నారా?''

మనస్ఫూర్తిగా జవాబిచ్చాడతను ''రాత్రయిందనీ, నిద్రపోవాలనీ గుర్తొస్తే...దాన్ని ప్రేమంటారా?''

తీయని మధురానుభూతుల ప్రవంతిలో కొట్టుకుపోతూ ఆమె. అనంతమైన ప్రేమామృత జలధిలో తేలియాడుతూ అతను. ఎవరు ముందుగా కదిలారో తెలీదు.

ఇద్దరూ దగ్గరయ్యారు. ఆమె చెవి దగ్గ మెల్లగా మంత్రించినట్లన్నాడ
తను. ''నాకు మీరంటే ఇష్టం...చాలా..! కు పుట్టినరోజు శుభాకాంక్షల్ని
కొంచెం భిన్నంగా తెలియజేయాలని ఈ ాలనిలా ఏర్పాటుచేశాక, తెల్లవా
రడానికింకా వ్యవధి ఉండడంతో అందమై ప్రభాతాన్ని మీతో పంచుకోవా
లనిపించి ఇదిగో, ఈ ఉత్తరం రాశాను'' సందించిన ఆ ఉత్తరాన్ని చద
వడం ప్రారంభించిందామె.

''గాలి కెరటాల తేలివచ్చే వేణునాదంల వీనుల రవళించాలట ఉత్తరం.
పదము పదమూ ఎదపాటై మనసును క ంచాలట ఉత్తరం. గౌతమీ!
అంత బాగా రాయడం నాకు రాదు. కానీ, ను తాకిన మైమరపును నాదాకా
మోసుకొస్తోన్న ఈ శీతల పవనం నన్ను ప్ర శ్నిస్తోంది. ఊరంతా రాత్రి
దుప్పటిని కప్పుకుని నిశ్శబ్దంగా నిద్రిస్తూన్న ఈ సమయాన నేనొక్కడ్నే
మేలుకుని నీ స్మృతుల చలిమంటల్లో కాగు గా ఇలా నా హృదయస్పంద
నను అక్షరీకరించడం చిత్రమైన అనుభూ ఎక్కడో చదివిన కవిత గుర్తు
కొస్తోంది. ''తేటవాగు నీటికింద - తెల్లని గ ులకరాయి మెరిసినట్టు సన్న
జాజి రెండల్లో వెరంలా నీ జ్ఞాపకం''

సంభ్రమంతో స్వప్నికావస్థలో ఉన్నట్లు ఆ ఉత్తరాన్ని చదువుతూన్న
ఆమెను రెప్పార్పకుండా చూస్తున్నాడత . ఇంతలో ఆమె కదిలింది.
అతని ముఖాన్ని చేతుల్లోకి తీసుకుంది.

ఆ తర్వాతేమయిందని తిలక్‌నడిగితే ఒ _ వాక్యం చెప్పి గడుసుగా తప్పు
కున్నాడాయన ''ఇది నీవు. ఇది నేను- ఇ పురం ఒక్కటైన ఈ నిమే
షమ్ము నిత్యమ్ము''

★ ★ ★

రెహమాన్ వెళ్లేసరికి గౌతమి తండ్రి భ
గీత చదువుతున్నాడు. అతనికి కుర్చీ ఆ
స్తూ అడిగాడాయన ''ఎవరు బాబూ
నువ్వు''

''నాపేరు రెహమానండీ'' పేరు వినగా
ఆయన ముఖంలో మారుతోన్న ఫీలింగ్స్
చూస్తూ కొనసాగించాడతను.

''ఇక్కడే హైస్కూల్లో టీచర్‌గా
జాయినై రెండు వారాలవుతోంది''

''ఇంతకీ ఇప్పుడేం పని
మీదొచ్చావు బాబూ?''

ఉపోద్ఘాతాయుసరం అని
పించి మాటా చెప్పాడు.

'నేనూ, గౌతమీ పరస్పరం
ఇష్టపడుతున్నామండీ. మీరు
అనుమతిస్తే ఆమెను నా జీవిత
భాగస్వామిగా చేసుకోవాలని నా
కోరిక'

ఆ ముసలాయనకంత కోపం
ఎప్పుడూ రాలేదేమో. కళ్లలో విస్ఫు
లింగాలు కురిపిస్తూ చెప్పాడాయన.

''చూడు బాబూ! మత భ్రష్టత్వం
కంటే మరణం మంచిదని భావించే
కుటుంబం మాది. ఇక నువ్వు వెళ్ళొచ్చు''

★ ★ ★

అనంతం వరకూ నిర్మించుకున్న ఆశల
మేడ అధఃపాతాళానికి అణిగిపోతోంది.
రెండు హృదయాల మధ్య పూసిన అనురాగసుమం మతం విషం తాకి వాడి
పోతోంది. ప్రపంచాన్నీ, పాఠశాలనీ వదిలేసి గదిలో మగ్గిపోతూన్న రెహ
మాన్ పక్కింట్లో కలకలం, రోదనలు విని పరుగుపరుగున వెళ్లాడు.

గౌతమి చెదిరిన బట్టలతో స్పృహలేకుండా పడి ఉంది. చుట్టూ ఆమె
స్నేహితులు కాబోలు నలుగురమ్మాయిలు. ''కాలేజ్ నుంచి వస్తూండగా
ఎవరో దారుణంగా రేప్ చేశారట. ఎలాగో ఇంటివరకూ వచ్చింది'' రోది
స్తూన్న ముసలాయనతో డాక్టర్ చెబుతున్నాడు.

''ఫర్లేదు శాస్త్రిగారూ! కాసేపటికి స్పృహలోకొస్తుంది''

ఇంకా దుఃఖిస్తూనే ఉన్న ఆయన ''ప్లీజ్...కొంచెం నిగ్రహించుకోండి''
అన్న రెహమాన్ మాటలతో బర్స్ట్ అయ్యాడు.

''ఎలా నిగ్రహించుకోను? రేపటిరోజుని తల్చుకుంటేనే భయమేస్తోంది.
రేపటినుండీ తను చేయని నేరానికి శిక్ష అనుభవిస్తుంది నా తల్లి. వివాహభా
గ్యమూ, కుటుంబ సౌఖ్యమూ లేక ...'' అతని మాటల్ని మధ్యలోనే కట్
చేస్తూ చెప్పాడు రెహమాన్. ''మీకేమీ అభ్యంతరం లేకపోతే గౌతమిని నేను
సంతోషంగా స్వీకరిస్తాను''. దిగ్భ్రమ చెందాడాయన.

''బాబూ!'' అన్నాడు నమ్మలేనట్లుగా.


''అవునండీ! ప్రేమకు మనసు ముఖ్యం గానీ తనువుతో ఏం పని?''

కదిలిపోయాడాయన. మెల్లగా దగ్గరకొచ్చి రెహమాన్‌ను ఆప్యాయంగా

## షహిల్ స్టయిల్

**షహిల్ ఖాన్ తను నటించిన 'స్టయిల్' సినిమా హిట్ తర్వాత తన స్టయిలే మార్చేశాడు. స్టేట్‌మెంట్స్ ఇచ్చే స్థాయికి ఎదిగిపోయాడు. 'నా వోన్ టాలెంట్‌తో ఇండస్ట్రీలోకి వచ్చాను. టాలెంట్ ఎప్పుడూ సక్సెస్‌నిస్తుంది. కేవలం గాడ్ ఫాదర్స్ వుంటేనే నెగ్గుకొస్తారనడం హంబక్. స్టార్స్‌కి ఫేస్ వాల్యూ వుండాలి. అప్పుడే లైఫ్ బావుంటుంది' అంటున్నాడు. చిన్నవాడైనా గట్టివాడే సుమా!**

-ప్రియ



దగ్గరకు తీసుకుంటూ అన్నాడు ''నాకు జ్ఞానోదయం కలిగించావు
బాబూ! చిన్నవాడివైనా, నిన్ను చూసి నేనూ నేర్చుకుంటాను.
మనిషికి మమత ముఖ్యం గానీ మతంతో ఏం పని?''

★ ★ ★

అవును. 'మతం'తో ఏం పని? మమతే విశ్వమానవాళికి
'మతం' అయిన రోజున ప్రపంచం ఒక శాంతిసౌధమవు
తుంది. కదూ...?

★ ★ ★

''మైగాడ్! నువ్వు చెప్పేది నిజమా?'' పందిరి
మంచం మీద గౌతమి నోటికందిస్తోన్న చిలకను
కొరుకుతూ అడిగాడు రెహమాన్. ''అవు
నండీ! మా నాన్నను ఒప్పించడానికి మరో
మార్గం లేదనిపించి మా స్నేహితుల
సాయంతో, డాక్టర్ గార్ని రిక్వెస్ట్ చేసి అలా
నాటకమాడేం'' ఆశ్చర్యంతో పెద్దవైన
అతని కళ్ళకు ఆమె రూపం ప్రేమమ
యమై కన్పిస్తోంది.

☆